కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా కంతేటి

విశాలాంధ్ర-పెదకాకాని : మండల కేంద్రమైన పెదకాకాని గ్రామానికి చెందిన కంతేటి యలమందరావును మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు లుగా నియామకం చేసినట్లు మంగళవారం తెలిపారు. కంతేటి యల మంద మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మాణిక్యం ఠాకూర్‌కు కృతజ్ఞ తలు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు లింగంశెట్టి ఈశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే షేక్ మస్తాన్ వలి, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

భవిష్యత్‌లో ఉన్నత స్థానాలకు ఎదగాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి అడ్మిషన్ సూపరింటెం డెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన దేవరపల్లి ప్రతాప్ కుమార్‌ను భీమ్ భారత్ రాష్ట్ర అధ్యక్షులు పాగళ్ళ ప్రకాష్, భీమ్ భారత్ ఎస్సీ, ఎస్టీ, ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు అంకం శ్యామ్ మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. భీమ్ భారత్ నాయకులు పాగళ్ళ ప్రకాష్, అంకంశ్యామ్ దేవరపల్లి ప్రతాప్ కుమార్‌ను శాలువ, బొకేలతో సత్కరించారు. భవిష్యత్తులో దేవరపల్లి ప్రతాప్ కుమార్ అత్యున్నతమైన స్థానాలకు ఎదగాలని వారు ఆకాంక్షించారు. దేవరపల్లి ప్రతాప్ కుమార్‌ను అభినందించిన వారిలో షెడ్యూల్ కులాల వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు అంబటి అనిల్, పోకూరి చిన్నబాబు పాల్గొన్నారు.

వైసీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-తాడేపల్లి : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 14వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని తాడేపల్లి క్రిస్టియన్ పేటలోని వైసీపీ తాడేపల్లి పట్టణ రూరల్ పార్టీ కార్యాలయంలో పట్టణ రూరల్ అధ్యక్షులు బుర్రముక్కు వేణు గోపాలస్వామిరెడ్డి, అమర నాగయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా వైసీపీ ఎంటీఎంసీ నగర అధ్యక్షులు దొంతి రెడ్డి వేమారెడ్డి పాల్గొని జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేశారు. ఐదేళ్లలో వైసీపీ సంక్షేమ పాలన అందించిందన్నారు. కార్యక్రమంలో తాడేపల్లి పట్టణ జేసీఎస్ కన్వీనర్ దొంతిరెడ్డి రామకృష్ణారెడ్డి, గుంటూరు జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు మేకా వెంకటరామిరెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు మేడ వెంకటేశ్వరరావు, మంగళగిరి నియోజకవర్గ జేసీఎస్ కన్వీనర్ మున్నంగి వివేకానంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంగళగిరి : వైసీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలుమంగళగిరి నగరంలోని ఎమ్మెల్యే ఆర్కే కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళ వారం పట్టణ, రూరల్ ప్రాంతాలలో, ముందుగా ఎమ్మెల్యే ఆర్కే కార్యాల యం, అలాగే నగరంలోని కొత్త బస్టాండ్ దగ్గర వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఎమ్మెల్యే ఆళ్ల రామ కృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల, మంగళగిరి నియోజక వర్గ వైసీపీ ఇన్‌చార్జ్ మురుగుడు లావణ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. పేదవారి కోసం విద్యా వైద్య రంగాలలో పెను మార్పులు తీసుకొచ్చిన ఘనత వైసీపీ ప్రభుత్వానిదేనని కొనియాడారు. పేదవాడి ఆర్థిక ఇబ్బందులను తొలగించేందుకు అనేక సంక్షేమ కార్యక్రమాలు రూపొందించి అనునిత్యం వారికి వైసీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి అండగా ఉంటున్నారన్నారు. వైసీపీనాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

భాదిత కుటుంబానికి రూ.20 లక్షలు పరిహారం

విశాలాంధ్ర-తెనాలి : టీడీపీ సోషల్ మీడియా కీచకులచే వేధించబడి మనస్తాపం చెంది మృతిచెందిన తెనాలి యువతి గీతాంజలి ఆత్మహత్య పట్ల ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారని మంగళవారం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో తెనాలి శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్ తెలిపారు. తనను దిగ్భ్రాంతికి గురిచేసిందని సీఎం అన్నారని, గీతాంజలి కుటుంబానికి రూ.20 లక్షలు పరిహారం ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు ఎమ్మెల్యే చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల తన కుటుంబానికి ఎంతో మేలు జరిగిందని గీతాంజలి ఇచ్చిన వీడియో ఇంటర్వ్యూపై ప్రతిపక్షాలకు చెందిన సోషల్ మీడియా కార్యకర్తల అనుచిత వ్యాఖ్యలు పోస్టు చేయడంతో ఆమె ఆత్మహత్యకు పాల్పడిందంటూ కుటుంబీ కులు పోలీసులకు ఫిర్యాదు చేశారని చెప్పారు. గీతాంజలికి జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ, వారి కుటుంబానికి అండగా ఉంటామని ఎమ్మెల్యే శివకుమార్ హామీ ఇచ్చారు. తెనాలి మార్కెట్ సెంటర్ పుర వేదిక నుండి గాంధీచౌక్ వరకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

కుట్టుమిషన్లు పంపిణీ

విశాలాంధ్ర-తాడేపల్లి: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్ఫూర్తితో టీడీపీ సీనియర్ నాయకులు కాట్రగడ్డ మధు సూదన్‌రావు ఆర్థిక సహకారంతో వడ్డేశ్వరంలో మంగళవారం సాయంత్రం మహిళలకు 40 కుట్టు మిషన్లు, రూ.20వేలు ఆర్థిక సహాయం అందచేశారు. అలాగే 47 మంది గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వడ్డేశ్వరం టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు ఈపూరి బాబు, గ్రామ తెలుగు మహిళా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పటాన్ కరీమున్నీసా, వడ్డేశ్వరం జ్యోతిరాణి, మద్దినేని సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

ఫారం G
ఆసక్తి వ్యక్తీకరణ కొరకు ఆహ్వానము
మిత్ర యార్న్స్ ప్రైవేట్ లిమిటెడ్
తెలంగాణ రాష్ట్రం, సిరిసిల్లలో ఆపరేటింగ్ చేస్తున్నది.
(ఇన్సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసీ బోర్డ్ ఆఫ్ ఇండియా (కార్పొరేట్ వ్యక్తుల కొరకు ఇన్సాల్వెన్సీ తీర్మాన ప్రక్రియ) రెగ్యులేషన్స్, 2016లోని రెగ్యులేషన్ 36ఎ(1) క్రింద)

క్ర.సం.	సంబంధిత వివరములు	
1.	కార్పొరేట్ డెటార్ పేరు, PAN & CIN / LLP నెం.	మిత్ర యార్న్స్ ప్రైవేట్ లిమిటెడ్ U17303TG2017PTC117255
2.	రిజిష్టర్డ్ ఆఫీస్ యొక్క చిరునామా	హెచ్.నెం.19-8, ఫ్లాట్ నెం.41/ఎ, చందులాల్‌బౌలి, ఆఫ్ విలేజ్, తిరుమలగిరి, సికింద్రాబాద్-500009.
3.	URL యొక్క వెబ్‌సైట్	లేదు
4.	స్థిర ఆస్తులు మెజారిటీ ఉన్న స్థలం యొక్క వివరాలు	సిరిసిల్ల, తెలంగాణ రాష్ట్రం.
5.	ప్రధాన ఉత్పత్తులు / సేవల యొక్క వ్యవస్థాపించిన సామర్థ్యం	6X240 రోటోర్స్
6.	గత ఆర్థిక సంవత్సరంలో విక్రయించబడిన ప్రధాన ఉత్పత్తులు / సేవల పరిమాణం మరియు విలువ	1440
7.	ఉద్యోగులు / వర్క్‌మాన్ యొక్క సంఖ్య	ప్రస్తుతానికి ఉద్యోగులు లేరు
8.	రెండు సంవత్సరాల చివరిగా అందుబాటులో ఉన్న ఆర్థిక నివేదికలు (షెడ్యూళ్లతో) సహా మరిన్ని వివరాలు, రుణదాతల జాబితాలు URLలో అందుబాటులో ఉన్నాయి	ip.mithrayarns@gmail.com కు మెయిల్ చేయడం ద్వారా వివరాలను పొందవచ్చు.
9.	కోడ్ యొక్క సెక్షన్ 25(2)(h) క్రింద దరఖాస్తుదారుల తీర్మానము కొరకు అర్హత	ip.mithrayarns@gmail.com కు మెయిల్ చేయడం ద్వారా వివరాలను పొందవచ్చు.
10.	ఆసక్తి వ్యక్తీకరణ స్వీకరణకు ఆఖరి తేది	28 మార్చి 2024
11.	పొటెన్షియల్ తీర్మాన దరఖాస్తుదారుల తాత్కాలిక జాబితా జారీ తేదీ	07 ఏప్రియల్ 2024
12.	తాత్కాలిక జాబితాకు అభ్యంతరముల దాఖలు చేయుటకు ఆఖరి తేదీ	12 ఏప్రియల్ 2024
13.	పొటెన్షియల్ తీర్మాన దరఖాస్తుదారుల తుది జాబితా జారీ తేదీ	23 ఏప్రియల్ 2024
14.	పొటెన్షియల్ తీర్మాన దరఖాస్తుదారులకు తీర్మాన ప్రణాళిక కొరకు వినతి మరియు ఇవాల్యుయేషన్ మ్యాట్రిక్స్, ఇన్ఫర్మేషన్ మెమొరాండమ్ జారీ తేదీ	23 ఏప్రియల్ 2024
15.	తీర్మాన ప్రణాళిక యొక్క దాఖలుకు ఆఖరి తేదీ	23 మే 2024
16.	ఆసక్తి వ్యక్తీకరణను సమర్పించడానికి ఇమెయిల్ ఐడిని ప్రాసెస్ చేయండి	ip.mithrayarns@gmail.com

తేది: 13-03-2024
ప్రదేశం: హైదరాబాద్

అజ్జ జాను
IBBI/IPA-001/IP-P00855/2017-2018/11576
F26, రాఘవరత్న టవర్స్, చిరాగ్ అలీ, అబిడ్స్, హైదరాబాద్
(మిత్ర యార్న్స్ ప్రైవేట్ లిమిటెడ్) కొరకు

నేడు జిల్లా సీపీఐ జనరల్ బాడీ సమావేశం

- హాజరుకానున్న రామకృష్ణ, ముప్పాళ నాగేశ్వరరావు
- సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ వెల్లడి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక కొత్తపేటలోని మల్లయ్య లింగం భవనం నందు బుధవారం ఉదయం 10 గుంటూరు జిల్లాలోని ఏడు నియోజకవర్గాల భారత కమ్యూనిస్ట్ పార్టీ (సీపీఐ) జనరల్ బాడీ సమావేశం జరుగుతుందని సీపీఐ జిల్లా కార్యదర్శి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జంగాల అజయ్ కుమార్ పేర్కొన్నారు. ఈ సమావేశానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కె.రామకృష్ణ ముఖ్యఅతిథి గానూ, ఉపన్యాసకులుగా సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వర రావు పాల్గొంటారని తెలిపారు. ఈ మేరకు మంగళ వారం కొత్తపేటలోని మల్లయ్యలింగం భవనం నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జంగాల అజయ్‌కుమార్ మాట్లాడారు. అలాగే 7 నియోజకవర్గాలలోని సీపీఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా పాల్గొంటారని స్పష్టం చేశారు. రాక్షస స్వభావం కలిగిన బీజేపీ దేశాన్ని పరిపాలిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మన రాష్ట్రంలోని టీడీపీ, జనసేన, వైసీపీ నాయకులు కేంద్రంలోని బీజేపీని ఎదుర్కొనలేక వారితో రహస్య సంప్రదిం పులు జరిపి మన రాష్ట్ర ప్రజలను మోసగిస్తున్నారని విమర్శించారు. మన దేశానికి మోడీ ప్రధాన మంత్రి అయినప్పటి నుంచి రెండు పూటలా తిండి తినలేని పరిస్థితిలో ప్రజలు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధి కోసం బీజేపీ సహకారం తీసుకుంటున్నామన్న వైసీపీ ప్రభుత్వం గానీ, డైరెక్ట్‌గా బీజేపీతో పొత్తు పెట్టుకుంటున్న టీడీపీ, జనసేన పార్టీలు మన రాష్ట్రానికి బీజేపీ ఏవిధంగా దోహదపడిందో చెప్పాలని ప్రశ్నించారు. మన రాష్ట్రానికి ఇవ్వాల్సిన ప్రత్యేక హోదా విభజన హామీలు, విశాఖ రైల్వే జోన్..కడపలో స్టీల్ ఫ్యాక్టరీ ఇవ్వకుండా బీజేపీ ప్రభుత్వం మోసం చేసిందని దుయ్యబట్టారు. చంద్రబాబునాయుడు, జగన్మోహన్‌రెడ్డిని, ఒకరినొకరు విమర్శించుకుంటారే గాని ఈ రాష్ట్రానికి అన్యాయం చేసిన బీజేపీ ప్రభు త్వాన్ని మాత్రం విమర్శించరని ఎద్దేవా చేశారు. తమిళనాడులోని స్టాలిన్, తెలంగాణలోని రేవంత్‌రెడ్డి, కర్ణాటకలోని డీకే శివ కుమార్‌లు తమ రాష్ట్ర ప్రయోజనాల కోసం పాటుపడిన విధంగా మన రాష్ట్ర అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులు ఎందుకు వ్యవహరించటం లేదని ప్రశ్నించారు. బీజేపీకి వ్యతిరేకంగా దేశంలోని అన్ని పార్టీల భాగస్వామ్యంతో ఇండియా కూటమి పని చేస్తుందని, ఇందులో సీపీఐ కూడా భాగస్వామిగా ఉండి పని చేయనుందని జంగాల అజయ్ కుమార్ వెల్లడించారు.

రానున్న ఎన్నికల్లో బీజేపీకి మద్దతు ఇచ్చే పార్టీలకు ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ మద్దతు ఇచ్చే వారికి వ్యతిరేకించే సీపీఐ శ్రేణులను సమాయత్తం చేసేందుకు బుధవారం ఉదయం 10 గంటలకు సీపీఐ జనరల్ బాడీ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి మాట్లాడుతూ బుధవారం జరిగే గుంటూరు జిల్లా సీపీఐ జనరల్ బాడీ సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. ప్రధాని నరేంద్రమోడీ అధికార వైసీపీ, ప్రతిపక్ష పార్టీల నాయకు లను తోలు బొమ్మలాట ఆడిస్తున్నారని ఎద్దేవా చేశారు. రాజధానికి ఇవ్వాల్సిన నిధులు ఇవ్వని మోడీ వెంట మన రాష్ట్ర అధికార, ప్రతి పక్షపార్టీల నాయకులు ప్రదక్షిణలు చేయడం దుర్మార్గమని దుయ్యబట్టారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పుప్పాళ్ళ సత్యన్నారా యణ, పచ్చల శివాజీ, మేడా హనుమంత రావు, జిల్లా సమితి సభ్యులు కొల్లి రంగారెడ్డి, జంగాల చైతన్య తదితరులు పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలి

- లేకుంటే రాష్ట్రం నుంచి తరిమికొడతాం

విశాలాంధ్ర-మంగళగిరి : అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయటంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి, అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు చిన్ని తిరుపతయ్య విమర్శించారు. మంగళగిరి నగరంలోని వేములపల్లి శ్రీకృష్ణ భవన్ నుంచి అగ్రిగోల్డ్ కస్టమర్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం వేములపల్లి శ్రీకృష్ణ భవన్ నుంచి, గౌతమ్ బుద్ధ రోడ్డు మీదగా, పాత బస్టాండ్, మెయిన్ బజార్ గాలిగోపురం సెంటర్ అంబేద్కర్ సెంటర్ మీదగా బైక్ ర్యాలీ నిర్వహించారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి, అగ్రిగోల్డ్ కస్టమర్ ఏజెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ నియోజకవర్గ గౌరవఅధ్యక్షులు చిన్ని తిరుపతయ్య మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధితుల పక్షాన అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు ఎన్నో పోరాటాలు చేసి అగ్రిగోల్డ్ బాధితుల తరఫున పోరాడుతున్నారన్నారు. జగన్‌మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే అగ్రిగోల్డ్ బాధితులు అందరికీ న్యాయం చేస్తానని అబద్ధపు హామీలు ఇచ్చి అగ్రిగోల్డ్ బాధితులను మోసం చేశారని ధ్వజమెత్తారు. ఎన్నికల ప్రచార సభల్లో మన ప్రభుత్వం రాగానే అందరికీ న్యాయం చేస్తానని రాష్ట్రంలో ఉన్న అగ్రిగోల్డ్ బాధితుల ఓట్లతో గద్దెక్కి ఇప్పటివరకు ఐదు సంవత్సరాలుగా అగ్రిగోల్డ్ ఎటువంటి న్యాయం చేయకుండా మాట తప్పి మడం తిప్పారని ఎద్దేవాచేశారు. ఎలక్షన్ నోటిఫికేషన్ వచ్చేలోపు అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలన్నారు. సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు, అసోసియేషన్ కోశాధికారి పి.కృష్ణారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి మూడు నెలల్లో రూ.10, రూ.20 వేల లోపు ఉన్న డిపాజిట్ దారులందరికి మన ప్రభుత్వం రాగానే న్యాయం చేస్తానని చెప్పి పూర్తిగా మోసపు హామీలు ఇచ్చి మోసం చేశాడని మండిపడ్డారు. రాబోయే ఎన్నికల్లో అగ్రిగోల్డ్ బాధితుల ఓట్లతో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని రాష్ట్రం నుంచి తరిమికొడతామన్నారు. ఈ నిరసన ర్యాలీలో అగ్రిగోల్డ్ కస్టమర్ అండ్ ఏజెంట్స్‌వెల్ఫేర్ అసోసియేషన్ నియోజకవర్గ అధ్యక్షులు డి.చక్రధర్‌బాబు, కార్యదర్శి జి.గౌరీ శంకర్, భాస్కర్‌రావు, ఎస్‌కే. భాష, శౌరి, జీవీ సుధాకర్, జగన్ మోహనరావు, రజనీ బాల, సీపీఐ మండల కార్యదర్శి జాలాది జాన్‌బాబు, ఏఐటీయూసీ నియోజక వర్గ కార్యదర్శి చిన్ని సత్యనారాయణ, బాపనపల్లి శంకర్రావు, ధారా గురునాథం, ఆళ్ళమూడి హనోక్ బాబు తదితరులు పాల్గొన్నారు.

కంచర్ల కాశయ్యను పరామర్శించిన దళిత స్త్రీ సాహితీ పరిషత్ రాష్ట్ర కన్వీనర్

విశాలాంధ్ర-తాడేపల్లి : ప్రజా కళాకారుడు, ప్రజానాట్యమండలి నాయకులు కంచర్ల కాశయ్యను మంగళవారం సాయంత్రం దళిత స్త్రీ సాహితీ పరిషత్ కన్వీనర్, చుండూరు దళిత ఉద్యమ నేత బీఎం లీలకుమారి పరామర్శించారు. కాశయ్య ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ రైట్స్ అండ్ యాక్ట్స్ రాష్ట్ర కార్యదర్శి కారుమంచి రామారావు, అంబేద్కర్ ఆర్మీ ట్రస్ట్ సభ్యులు బూసీ గోవిందరాజులు, గంజి వెంకయ్య పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే సుభిక్ష పాలన

విశాలాంధ్ర-పొన్నూరు: పరిపాలనను గాడిలో పెట్టి ప్రజలను సుభిక్ష పాలన అందించాలంటే చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమని టీడీపీ నాయకులు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్యే, పొన్నూరు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి ధూళిపాళ్ల నరేంద్రకుమార్‌లు అన్నారు. మంగళవారం పొన్నూరు మండలంలో టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల ఆధ్వర్యంలో రోడ్డు షో నిర్వహించారు. ప్రచార వాహనంపై ప్రజలకు అభివాదం చేస్తూ తమ పవిత్రమైన ఓటును తెలుగుదేశం పార్టీకి వేయాలని వారు కోరారు. తొలుత బ్రాహ్మణకోడూరులో ప్రారం భం అయిన ర్యాలీ వెల్లలూరు, మామిల్లపల్లి, మునిపల్లె, గోళ్లమూడిపాడు, శ్రీపురం, పచ్చల తాడిపర్రు, కట్టెంపూడి, తాల్లపాలెం, ఆలూరు, కొండముదిలో జరిగిన పర్యటనలో పాల్గొన్నారు. పెమ్మసాని మాట్లాడుతూ 'దారి పొడవునా రోడ్లన్నీ కొట్టుకు పోయి కనిపిస్తున్నాయి. ఐదేళ్లు గడుస్తున్నాయి, ఎన్ని రోడ్లు వేశారు? నియోజకవర్గంలో రోడ్లు వేయలేని నాయకుడిని, ఈ వైసీపీ నాయకులు గుంటూరు ఎంపీగా పంపించారని ఎద్దేవా చేశారు. ధూళిపాళ్ల నరేంద్ర మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి పాలనలో అన్ని వ్యవస్థలు అస్తవ్యస్తంగా మారాయన్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. పర్యటనలో బీజేపీ రాష్ట్ర మీడియా కో ఆర్డినేటర్ పాతూరి నాగభూషణం, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉప విద్యాశాఖాధికారిపై అసత్య ఆరోపణలు తగదు

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: జిల్లా ఉప విద్యాశాఖధికారిపై, కొంతమంది ప్రధానోపాధ్యాయులు కక్షతో తప్పుడు అసత్య ఆరోపణలు చేయిస్తూ ఆయన ప్రతిష్టకు భంగం కలిగిస్తున్నారని రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్, మారుమూడి విక్టర్ ప్రసాద్‌కు భీమ్ సేన్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు నలుపు నీలాంబరం ఆధ్వర్యంలో దళిత, ప్రజా సంఘాల నేతలు రాయపూడి చిన్నరాజు, బండ్లమూడి స్టాలిన్ బాబు, చిన్నం డివిడి విలియమ్స్, రాయపూడి మరియదాసు తదితరులు గుంటూరుకు విచ్చేసిన ఆయనకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసత్య ఆరోపణలు చేస్తూ దళిత అధికారిపై ప్రచార మాధ్యమాల్లో గ్లోబెల్ ప్రచారం చేసి ఆయనను మానసికంగా వేధిస్తున్నారని, సమాజంలో ఆయన ప్రతిష్టను దిగజారుస్తున్నారన్నారు. తమ మాట వినలేదనే ఉద్దేశంతోనే ఆయనను బదిలీ చేయించే దురుద్దేశంతో తప్పుడు ఫిర్యాదులు చేస్తున్నారని కమిషన్ చైర్మన్‌కి విన్నవించారు. అవినీతికి పాల్పడితే ఫిర్యాదు చేయాలి గాని, నిందలు మోపటం సరి కాదన్నారు.

జాతీయ ఒలంపియాడ్‌లో నెహ్రూనికేతన్‌కు రాష్ట్ర ర్యాంక్

విశాలాంధ్ర-తెనాలి : న్యూఢిల్లీకి చెందిన సిల్వర్‌జోన్ ఫౌండేషన్‌వారు గతేడాది డిసెంబర్‌లో నిర్వహించిన జాతీయ గణిత ఒలంపియాడ్‌లో స్థానిక బోస్‌రోడ్డులోని నెహ్రూనికేతన్‌కు చెందిన బాలబాలికలు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారని మేనేజింగ్ డైరెక్టర్ మురళీకాంత్ వి దాసరి విలేకర్ల సమావేశ ంలో తెలిపారు. విద్యార్థులు శర్మిష్ఠ (179వ ర్యాంక్), ఎన్. కరుణశ్రీ (305వ ర్యాంక్), సి.హెచ్. ఈశ్వర్‌బాబు (321), కె. సహస్రద్యుతి (340వ ర్యాంక్), సి.హెచ్.జయశ్రీనివాస్ (403వ ర్యాంక్), కాజా తరుణి (467వ ర్యాంక్) సాధించారన్నారు. మంగళవారం నెహ్రూనికేతన్ పాఠశాల సమావేశ హాలులో అభినందన సభ జరిగింది. సిల్వర్‌జోన్ ఫౌండేషన్‌వారు న్యూఢిల్లీ నుండి పంపిన ధ్రువపత్రాలతో పాటు బంగారు, రజత, కాంస్య పతకాలను నెహ్రూనికేతన్ మేనేజింగ్ డైరెక్టర్ మురళీకాంత్ వి దాసరి విజేతలకు అందజేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఓలంపియాడ్స్‌లో అభినందనీయమని, భవిష్యత్తులో మరిన్ని పోటీలలో పాల్గొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బాలబాలికలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కేఎల్‌యూలో ముగిసిన ఆంగ్ల విభాగ అంతర్జాతీయ సదస్సు

విశాలాంధ్ర-తాడేపల్లి : ఆంగ్ల భాష సాహిత్యాన్ని విద్యార్థులకు సులువైన పద్ధతులలో భోధించాలని కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ ఆంగ్ల విభాగాధిపతి డాక్టర్ కేవీ దివ్య అన్నారు. మంగళవారం వర్సిటీ ప్రాంగణంలోని న్యూ సెమినార్ హాలులో జరిగిన ఆంగ్ల అంతర్జాతీయ సదస్సు ముగింపు సభలో ఆమె విద్యార్థులు, అధ్యాపకులను ద్దేశించి మాట్లాడారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఆంగ్ల భాష పండితులు సదస్సులో పాల్గొని ఆంగ్ల భాష సులువుగా బోధించడం, నేర్చుకోవడం అనే అంశాలపైన ప్రసంగించారు. కార్యక్ర మంలో వర్సిటీ వైస్ చాన్సులర్ డాక్టర్ జి.పార్థసారదివర్మ, ప్రో వైస్ చాన్సులర్లు డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, ఎఫ్ఈడీ డైరెక్టర్ డాక్టర్ ఎ.జగదీష్, కో ఆర్డినేటర్ డాక్టర్ ప్రొఫెసర్, డీన్, ఫ్యాకల్టీ ఆఫ్ ఆర్ట్స్, ఎడ్యుకేషన్ అండ్ సోషల్ సైన్సెస్ డాక్టర్ కల్పనా పురోహిత్ తదితరులు పాల్గొన్నారు.

సీఆర్ పార్కులో మహిళా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరు : ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో స్థానిక కృష్ణ నగర్‌లోని కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు పార్కులో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య నగర నాయకురాలు ఆకిటి సుశీల అధ్యక్షతన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మహిళా సమాఖ్య గుంటూరు జిల్లా అధ్యక్షులు సంగిరెడ్డి వాణి మాట్లాడుతూ భారతదేశం సాంకేతికంగా అభివృద్ధి పథంలో ముందుకు దూసుకుపోతున్న ఈ తరుణంలో కూడామహిళలపై దాడులు ఏమాత్రం తగ్గడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ నాయకులు తాత్కాలికమైనటువంటి ప్రయోజనాలు కల్పిస్తున్నారే కానీ మహిళలు ఆర్థికంగా సామాజికంగా దృఢపడే విధంగా వారి రాజకీయ నిర్ణయాలు ఉండడం లేదని అన్నారు. మహిళలను కేవలం రాజకీయ ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నా రని, మహిళల రక్షణ కోసం చేస్తున్నటువంటి చట్టాలు పేపర్లలో దృఢంగా, కఠిన ంగా ఉంటున్నాయని ఆచరణలో అది సాధ్యం కావడం లేదన్నారు. అందువల్లనే మహిళలపై దాడులు ఏమాత్రం తగ్గడం లేదన్నారు. అత్యంత కఠినమైన టువంటి శిక్షలు వచ్చిన నాడే మహిళలపై అకృత్యాలు తగ్గుతాయని, ప్రభుత్వాలు ఆ విధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రజని, రమాదేవి, కోచ్ ఆడమ్స్, సీపీఐ అశోక్ నగర్ శాఖ కార్యదర్శి ఆకిటి రామ చంద్రుడు, కట్టా వెంకటేశ్వర్లు, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికునికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-పొన్నూరు : భవన నిర్మాణ కార్మికునికి ఆర్థిక సహాయం అందించక కార్మికులను ఇబ్బందిపెడుతున్న ప్రభుత్వ చర్యలను ఖండించాలని ఏఐటీయూసీ పొన్నూరు నియోజకవర్గ అధ్యక్షులు అరేటి రామారావు అన్నారు. బోరు, ప్లంబింగ్ అండ్ ఎలక్ట్రికల్ యూనియన్ సభ్యుడు షేక్ అఫ్జల్ భాష పని ప్రదేశంలో గాయపడి అనారోగ్యంతో బాధపడుతున్న ఆయనను పరామర్శించారు. ఆయన కాలుకు ఆపరేషన్ చేయవలసి వచ్చింది. దానికి ప్రభుత్వం, భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు నుంచి ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. బోరు, ప్లంబింగ్ అండ్ ఎలక్ట్రికల్ యూని యన్ నుంచి ఆ యూనియన్ అధ్యక్షులు కంచర్ల సుధీర్, కమిటీ నాయకులు టిక్కవరపు సుబ్బారావు, గుబ్బపుసాల అచ్చయ్య, కొండేటి బ్రహ్మం, ఖాన్, గాయపడిన అఫ్జల్ భాషకు రూ.10 వేలు ఆర్థిక సహాయం అందచేశారు.

ఒకరికి పౌరసత్వాన్ని కల్పించటం రాజ్యాంగ ఆశయాలకు భిన్నం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : నాలుగేళ్ళ నాటి పౌరసత్వ సవరణ చట్టాన్ని ఎన్నికల నోటిఫికేషన్ వెలువడటానికి కాస్తంత ముందుగా ఆచరణలోకి తేవటం అధికార పక్షానికి రాజకీయంగా ప్రయోజనం చేకూర్చేందుకేనని విశ్రాంత ప్రధానోపాధ్యాయులు బీసీహెచ్ అనంత రామయ్య ఆరోపించారు. స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో 'పౌరసత్వ సవరణ చట్టం అమలు ఇప్పుడే ఎందుకు' అనే అంశంపై వక్తలు తమ అభిప్రాయాలు వ్యక్తంచేశారు. అనంత రామయ్య మాట్లాడుతూ దేశ చరిత్రలో తొలి సారిగా భారత పౌరసత్వ అర్హత పరీక్ష మతం ప్రాతిపదికన జరగబోతుందని, పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్‌ల నుంచి వలస వచ్చిన ముస్లిమేతర శరణార్థులకు తగిన పత్రాలు లేకున్నా ఈ దేశ పౌరసత్వాన్ని కల్పించేందుకు ఈ పౌరసత్వ సవరణ చట్టంలో నిబంధనలు ఉన్నాయన్నారు. విద్యావేత్త ఆర్‌వీ సింగరయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగ విధానాలకు భిన్నంగా ఇస్లామిక్ దేశాల నుంచి తరలివచ్చిన ఆయా మతాల వారు అంటూ కొందరిని ప్రత్యేకించి ఒక మతం వారిని వేరుపరచటం రాజ్యాంగాన్ని అవమానిం చటమేనన్నారు. ఈ కార్యక్రమంలో కొండా శివరామిరెడ్డి, వెంకటరత్నం, సదాశివం తదితరులు పాల్గొన్నారు.

పీఎం ముఖాముఖి కార్యక్రమానికి పకడ్బందీగా ఏర్పాట్లు

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: భారత ప్రధాని నరేంద్ర మోది బుధవారం దేశంలోని ఎస్‌హెచ్‌జి సభ్యులతో ప్రత్యక్ష ప్రసార కార్యక్రమం ద్వారా ముఖాముఖి నిర్వహించనున్న నేపథ్యంలో ఇందుకు సంబంధించి కలక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంక రన్ సమావేశ మందిరంలో చేపడుతున్న ఏర్పాట్లను మంగళవారం సాయంత్రం స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ గంధం చంద్రుడు జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డితో కలసి పరిశీలించారు. ప్రధాన మంత్రి వర్చువల్ విధానంలో పాల్గొనే ముఖాముఖి కార్యక్రమానికి పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలని అధికారు లను ఆదేశించడం జరిగింది. కార్యక్రమంలో మినిస్టర్ ఆఫ్ సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్ మెంట్ డిజిఎం సపన్ బారువా, డీడీ సోషల్ వెల్ఫేర్ మధుసూధన రావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడి ప్రేమ కుమారి, డిఐఓ బిమల్ కుమార్ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
గుంటూరు జిల్లా

అక్రమంగా నగదు, మద్యం తరలించకుండా చర్యలు : కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: సార్వత్రిక ఎన్నికల్లో ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేయటానికి అక్రమంగా నగదు, మద్యం తరలించకుండా ఎన్ఫోర్స్మెంట్ ఏజెన్సీలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీసీ సమావేశ మందిరంలో ఎన్ఫోర్స్మెంట్ ఏజెన్సీల నోడల్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, ఎస్పీ తుషార్ డూడీ తో కలసి పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన వెంటనే ఎన్ఫోర్స్మెంట్ ఏజెన్సీలైన ఆదాయపు పన్నుశాఖ, స్టేట్ టాక్స్, సెబ్, ఎక్సైజ్, ఫారెస్ట్, పోలీస్ తదితర శాఖలు ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లం ఘనలు, పార్టీలు, అభ్యర్థుల ఖర్చులు, అనాధికారికంగా తరలించే మద్యం, నగదు, బహుమతులను అరికట్టేందుకు పూర్తి సన్నద్ధతకు ముందస్తుగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై అందిన ఫిర్యాదులపై వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా సెబ్ అధికారి ఎల్ రంగారెడ్డి, జిల్లా ఫారెస్ట్ అధికారి మహబుబ్ బాషా, జిల్లా ఖజానా శాఖ అధికారి రాజ గోపాల్, జిల్లా ఆడిట్ అధికారి బి ధనలక్ష్మీ, స్టేట్ టాక్స్ డిప్యూటీ కమిషనర్ మురళీ కృష్ణ, తెనాలి ఆర్డీఓ ప్రసాద్, డీఎస్పీ రమణమూర్తి, శిక్షణా నోడల్ అధికారి, పీడీడీఆర్డీఏ హరిహరనాథ్ పాల్గొన్నారు.

ఘనంగా 'వైసీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : వైఎస్ జగన్ అనే వ్యక్తితో ప్రారంభమైన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేడు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రజల ఆధారాభిమానాలు పొందుతున్న పార్టీగా ఎదిగిందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, పశ్చిమ నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి విడుదల రజిని పేర్కొన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 13 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా స్థానిక చంద్రమౌళి నగర్‌లో ఉన్న పశ్చిమ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు మంగళవారం వైభవంగా నిర్వహించారు. మంత్రి విడుదల రజిని పార్టీ జెండాను ఎగురవేశారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాదయాత్రలో పేదలకు ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేసిన ముఖ్యమంత్రిగా జగన్‌కే సాధ్యమైందన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి కుటుంబానికి భరోసా కల్పించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని కొనియాడారు. ఓటమి భయంతోనే చంద్రబాబు నాయుడు పొత్తులు కుదురుచుకున్నారని ఎద్దేవా చేశారు. గత ఎన్నికల్లో టీడీపీ ఏవిధంగా పరాజయం పాలైందో అంతకన్నా ఘోరంగా పరాజయం పాలౌతుం దన్నారు. కార్యక్రమంలో జీడీసీసీ బ్యాంక్ చైర్మన్ లాలుపురం రాము,పశ్చిమ నియోజక వర్గ కార్పొరేటర్లు, అధ్యక్షులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా విధులు నిర్వహించాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: సెక్టోరల్ అధికారులు ఎన్నికల సంఘం నిర్దేశిత మార్గాదర్శకాలకు అనుగుణంగా విధులు నిర్వహించాలని నగర కమిషనర్, తూర్పునియోజకవర్గ ఈఆర్‌ఓ కీర్తి చేకూరి తెలిపారు. సాదారణ ఎన్నికల విధులపై సెక్టోరల్, రూట్ అధికారులకు అదనపు కమిషనర్ పశ్చిమ నియోజకవర్గ ఈఆర్‌ఓ కె.రాజ్యలక్ష్మీతో కలిసి మంగళవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా గుంటూరు తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల్లో ఒక్కో నియోజకవర్గానికి 22 మంది సెక్టోరల్, 22 మంది రూట్ అధికారులకు విధులు కేటాయించామన్నారు. ఎన్నికల సంఘం ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చిన నాటి నుండి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులోకి వస్తుందని, సెక్టోరల్ అధికారులు ముందుగా తమకు కేటాయించిన ప్రాంతాల్లో పోలింగ్ కేంద్రాలను రూట్ మ్యాప్ ప్రకారం పరిశీలించాలన్నారు. ఎన్నికల సంఘం నిబంధనలు, మార్గాదర్శకాలతో కూడిన హ్యాండ్ బుక్‌ని క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని సూచించారు. ఏఈఆర్‌ఓలు ప్రదీప్ కుమార్, సునీల్, ఎస్.ఈ. సుందర్రామిరెడ్డి అధికారులు పాల్గొన్నారు.

సెలవులకు అనుమతి తప్పనిసరి : ఎన్నికల విధులు కేటాయించబడిన అధికారులు, సిబ్బంది పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండాలని, ముందస్తు అనుమతి లేకుండా సెలవులు తీసుకోకూడదని నగర కమిషనర్ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల్లో ఎన్నికల విధులనిర్వహణ పై పశ్చిమ నియోజకవర్గ ఈ.ఆర్.ఓ., అదనపు కమిషనర్ కె.రాజ్యలక్ష్మీ, ఏఈ ఆర్‌ఓలు, సూపరిండెంట్లతో కమిషనర్ చాంబర్‌లో సమీక్షా సమావేశం జరి గింది. కమిషనర్ చాంబర్‌లో ఎన్నికల సంఘం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల జాబితాపై అందిన ఆర్జీల పరిష్కారంపై పశ్చిమ నియోజకవర్గ ఈఆర్‌ఓ, అదనపు కమిషనర్ కె.రాజ్యలక్ష్మీతో సమావేశం నిర్వహించారు.

'జై భారత్ నేషనల్ పార్టీ' గుంటూరు ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ సుశీల్ రాజా

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : కాస్మోటిక్ డెంటల్ సర్జన్, రూట్ కెనాల్ స్పెషలిస్ట్ డాక్టర్ సుశీల్ రాజా 'జై భారత్ నేషనల్ పార్టీ తరుపున గుంటూరు ఎంపీగా బరిలో నిలుస్తున్నట్లు ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ సీబీఐ డైరెక్టర్ జేడీ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం స్థానిక అమరావతిరోడ్డు నారాయణ కాలేజీ ఎదురుగా ఉన్న 'డెంటోస్' క్లినిక్ నందు మీడియా సమావేశం జరిగింది. జేడీ లక్ష్మీనారాయణ డాక్టర్ సుశీల్ రాజాకు నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం జేడీ మీడియాతో మాట్లాడుతూ తమ పార్టీ తరుపున ప్రతి నియోజకవర్గానికి మ్యానిఫెస్టోను తయారు చేసినట్లు తెలిపారు. 175 నియోజక వర్గాలను 175 అభివృద్ధి కేంద్రాలుగా మ్యానిఫెస్టో తయారు చేసినట్లు పేర్కొన్నారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే చదువు కున్న యువత కోసం జనవరి 26న గ్రూప్-1 నోటిఫికేషన్, అగస్టు 15న గ్రూప్-2, సెప్టెంబర్ 5న డీఎస్సీ నోటిఫికేషన్, అక్టోబర్ 31న ఎస్సై, కానిస్టేబుల్ నోటిఫికేషన్ విడుదల చేయడం జరుగుతుందన్నారు. ఎంపీ అభ్యర్థి డాక్టర్ సుశీల్ రాజా మాట్లాడుతూ జై భారత్ నేషనల్ పార్టీ తరుపున గుంటూరు ఎంపీ అభ్యర్థిగా నిలబడు తున్నందున మీ అమూల్యమైన ఓటును నాకు వేస్తే గుంటూరు అభివృద్ధికి పాటుపడతానన్నారు. ఈ కార్యక్రమంలో జై భారత్ పార్టీ జనరల్ సెక్రటరీ పోతినేని రామారావు తదితరులు పాల్గొన్నారు.

నూతన తహశీల్దార్‌గా రాఘవేంద్రరావు

ఫిరంగిపురం-విశాలాంధ్ర: ఫిరంగిపురం మండల నూతన తహశీల్దార్‌గా జి.రాఘవేంద్రరావు మంగళవారం బాధ్యతలు చేప ట్టారు. ప్రత్తిపాడు మండల తహశీల్దార్‌గా పని చేస్తూ ఎన్నికల నేపథ్యంలో ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఫిరంగిపురంబదిలీపై వచ్చారు. నూతన తహశీల్దార్ రాఘవేంద్ర రావు మాట్లాడుతూ ప్రజల సమస్యలపై దృష్టి సారిస్తానని చెప్పారు. తహశీల్దార్ వెంట డిప్యూటీ తహశీల్దార్ రాజారమేష్‌మోహన్, ఉన్నారు.

CHANGE OF NAME

I, **VEGINATI JAYANTHI** (Old Name), W/o. MAGULURI YOGAIAH, Resident of Flat No.C3, Sri Nivas Apartment, JKC College Back Side Road, Near Krishna Tulasi Gas Godown, Guntur, A.P. I have changed my name as **MAGULURI JAYANTHI** (New Name) W/o. MAGULURI YOGAIAH, Hereafter my name is known as **MAGULURI JAYANTHI** (New Name) W/o. MAGULURI YOGAIAH.

విశాలాంధ్ర
పల్నాడు జిల్లా

తాగునీరు ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - దుర్గి : వేసవి దృష్ట్యా గ్రామాల్లో త్రాగునీరు ఎద్దడి నివారణకు ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు తక్షణమే ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ యేచూరి సునీత అన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో త్రాగునీరు, ఆరోగ్యశ్రీ కార్డులు, ఉపాధి హామీ పథకం, ప్రభుత్వ శాఖల పనితీరు, అంశాల పై మంగళవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ కార్యక్ర మానికి ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసిన యేచూరి సాయిశంకర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన సర్వేలు, కార్యక్రమాలు సకాలంలో పూర్తి స్థాయిలో అధికారులు పనిచేసి మండలా భివృద్ధికి తోడ్పాటును అందించారని అన్నారు. ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ సురేష్ మాట్లాడుతూ వేసవి కాలంలో నీటి సమస్య ఉంటుందని, ప్రతిపాదనలు తయారు చేసి ఉన్నతాధి కారులకు పంపించి పరిష్కా రానికి కృషి చేస్తానని చెప్పారు. వెటన్నరీ డాక్టర్ నాగవల్లి మాట్లాడుతూ పశువులకు భీమా సౌకర్యం ప్రభుత్వం కల్పించిందని, భీమా చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో ఎంపీడీఓ గుప్తా, వెలుగొండారెడ్డి, ఇస్తేరురాణి, వెంకటేశ్వర్లు, చంద్రయ్య, హెల్త్ సూపర్‌వైజర్ వెంకటేశ్వర్లు, పి.శివప్రసాద్ పాల్గొన్నారు.

పేదలకు అండగా వైసీపీ

విశాలాంధ్ర - సత్తెనపల్లి : సమాజంలోని అన్ని వర్గాలకు సంతృప్తికర స్థాయిలో సంక్షేమ పద కాలను అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికే దక్కిందని శాసన మండలి సభ్యురాలు పోతుల సునీత అన్నారు. పట్టణ వైసీపీ కార్యాలయంలో మంగళవారం జరిగిన 14వపార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పల్నాడు జిల్లా మహిళా నాయకురాలు డాక్టర్ గీతా హసంతి అధ్యక్షత వహించారు. పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చల్లంచర్ల లక్ష్మీ తులసి పాల్గొన్నారు.

ఆసరా డబ్బులు ఎక్కడ సారూ..

విశాలాంధ్ర - సత్తెనపల్లి : సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రే ఆసర పథకంలో లబ్ధిదారులకు వారి ఎకౌంట్‌లో వేసే నగదు సంబందించిన బటన్ నొక్కి దాదాపు నెలరోజులు గడుస్తున్నా చాలా మంది లబ్దిదారులకు ఇంతవరకు డబ్బులు పడలేదని పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి దివ్వెల శ్రీనివాసరావు ఆరోపించారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ద్వాక్రా మహిళలకు అందించే ఆసర పథకం ద్వారా లబ్ధిదారులకు ఇచ్చే నగదును ముఖ్యమంత్రి బటన్ నొక్కి దాదాపు నెల రోజులు గడుస్తున్నా వారి ఖాతాలలో జమకాలేదని ఆ డబ్బులు ఎక్కడా అంటూ ఆయన ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యేలు అంబటి రాంబాబు మహిళలను గంటల తరబడి వేచి ఉంచి పబ్లిసిటీగా ఉపయోగించుకున్నారే కాని అవి వారి ఖాతాల్లోకి దాదాపు నెల రోజులు గడుస్తున్నా వేయలేదని, వాటి గురించి మంత్రి పట్టించుకోరా అని ప్రశ్నించారు. వెంటనే లబ్దిదారుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండు చేశారు.

వరికపూడిశెల పనులు ప్రారంభం

విశాలాంధ్ర-వెల్దుర్తి : ఎగువ పల్నాడు ప్రజల చిరకాల వాంఛ అయిన వరికపూడిశెల ఎత్తిపోతల పథక పనులను మాజీ మంత్రి అనిల్ కుమార్, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డిలు సోమవారం ప్రారంభించారు. ప్రస్తుతం రెవెన్యూ భూమిలో రెండు మీటర్ల వెడల్పు గల లోతైన పైపులైను తీయడం జరుగుతుందని, త్వరలోనే పైపులైన్లు వేయడానికి పైపులు వస్తాయని వారు తెలిపారు. వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు కుర్రి సాయి మార్కొండ రెడ్డి అధ్యక్షత వహించిన ఈ సభలో వినుకొండ శాసనసభ్యులు బ్రహ్మనాయుడు మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు కావలసిన అనుమతుల కోసం పిన్నెల్లి రామ కృష్ణారెడ్డి పడిన శ్రమ అంతా ఇంత కాదని కొనియాడారు. కష్టతరమైన ప్రాజెక్టుకు వైసీపీ అధికారం చేపట్టిన తర్వాత ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి కేంద్రం పెద్దలతో మాట్లాడి అన్ని శాఖల అనుమతులను మంజూరు చేయించి ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ యువజన నాయకులు పిన్నెల్లి వెంకటరామిరెడ్డి, సభను ఉద్దేశించి ప్రసంగించారు. పలువురు మెగా కంపెనీ అధికారులు, వైసీపీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

ఎన్నికల బాండ్ల వివరాలు వెల్లడించాలి

విశాలాంధ్ర-పిడుగురాళ్ల : ఎన్నికల బాండ్ల వివరాలు వెల్లడించాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో మంగళవారం పిడుగురాళ్ల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం పల్నాడు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపాలరావు మాట్లాడుతూ ఈ స్కీం ప్రవేశపెట్టిన 2019 ఏప్రిల్ 12 నుంచి 2024 ఫిబ్రవరి 15వ తేదీ వరకు జరిగిన బాండ్లు కొనుగోలు వివరాలను వెల్లడి చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించినా కేంద్ర ప్రభుత్వ ఒత్తిడి మేరకు ఎస్‌బీఐ యాజమాన్యం కప్పదాటు వైఖరి ప్రదర్శిస్తుందని విమర్శించారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఎన్నికల బాండ్ల ద్వారా నిధులు సేకరించటం రాజకీయ అవినీతిని చట్టబద్ధం చేయ టమేనన్నారు. అవినీతి సొమ్మును పోగేసుకొని ప్రజాస్వామ్య ప్రభుత్వాలను కూల్చి, ప్రజాస్వామ్య వ్యవస్థను, ఎన్నికల వ్యవస్థను పరిహాసం చేస్తుందని విమర్శించారు. తెలకపల్లి శీను, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రపంచ దార్శనికుడు బీఆర్ అంబేద్కర్

విశాలాంధ్ర - దుర్గి : ప్రపంచ దార్శనికుడు, మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని, ఆయన సేవలు మరువలేనివని వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రా మిరెడ్డి అన్నారు. దుర్గి ఏఈఎల్‌సీ చర్చి షాపింగ్ కాంప్లెక్స్ ముందు నూతనంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి మంగళవారం దుర్గికి విచ్చేశారు. సర్పంచ్ రాయపాటి మాణిక్యం, జడ్పీటీసీ యల్లమంద, మాజీ యార్డు ఛైర్మన్ వెలిదండి గోపాల్, దుర్గి యార్డు డైరెక్టర్ కె.సూర్యనారాయణ, చాట్ల రమేష్, యకటీల బుచ్చిబాబు, కటకం చినవెంకటయ్య, సొసైటీ ఛైర్మన్ కటకం రాంమోహన రావు, తోటకూర వెంకటేశ్వర్లు నాయకులు, కార్యకర్తలుపాల్గొన్నారు.

సేవా కార్యక్రమాల్ని ప్రోత్సహించాలి

విశాలాంధ్ర - గురజాల : సేవా కార్యక్రమాలను అందరూ ప్రోత్సహించాలని గురజాల తహశీల్దార్ అశోక్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రతి మంగళవారం గురజాల పాతపాటమ్మ అమ్మవారి దేవాలయానికి వచ్చే భక్తులకు, వృద్ధులకు, అనాథలకు, యాచకులకు, స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి తహశీల్దార్ అశోక్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెనాలి వాసులు ఎం.కృష్ణమూర్తి, గురజాల పట్టణ వాసులు కటికల నాగేశ్వరరావు సహాయ సహకారాలు అందించినట్లు ఫౌండేషన్ అధ్యక్షులు గుండా కాశీ తెలిపారు. స్మైల్ ఫౌండేషన్ అధ్యక్షులు గుండా కాశీ విశ్వనాథం, ఉపాధ్యక్షులు బండి రవి, షేక్ అజీజ్ పాల్గొన్నారు.

నేడు సీపీఐ జనరల్ బాడీ సమావేశం

విశాలాంధ్ర - వినుకొండ : భారత కమ్యూనిస్టు పార్టీ పల్నాడు జిల్లా జనరల్ బాడీ సమావేశం ఈనెల 13న తేదీ బుధవారం మధ్యాహ్నం 3గంటలకు కారంపూడి రోడ్‌లోని గోగినేని ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్నట్లు సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు మంగళవారం తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కే. రామకృష్ణ. సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు. పల్నాడు జిల్లా సీపీఐ కార్యదర్శి ఏ. మారుతి వరప్రసాద్ పాల్గొంటారని ఆయన తెలిపారు. జిల్లాలోని ఏడు నియోజకవర్గాల కార్యదర్శులు. మండల పట్టణ శాఖ కార్యదర్శులు సభ్యులను సమన్వయపరచి విధిగా హాజరయ్యేటట్లు చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో. జిల్లాలోని ప్రజా సమస్యలతో పాటు. రానున్న ఎన్నికలలో భారత కమ్యూనిస్టు పార్టీ తీసుకునే నిర్ణయాలు. తదితర అంశాలు ఈ సమావేశంలో రాష్ట్ర నాయకత్వం వివరిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఉలవలపూడి రాము, అప్పరాజు పవన్, కొప్పెరపు మల్లికార్జున, ఎస్.కె మస్తాన్ వలి, పిన్నబోయిన వెంకటేశ్వర్లు, బాలరాజు, కొండలు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పల్నాడు ప్రజలను మోసం చేయొద్దు

విశాలాంధ్ర - వినుకొండ : రాజకీయ ప్రయోజనాల కోసం "వరికపుడిశెల ప్రాజెక్టు"ను శంకుస్థాపనలు, పనుల పర్యవేక్షణల పేరుతో పల్నాడు ప్రజలను మోసం చేయొద్దని సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్, సీపీఎం పల్నాడు జిల్లా కమిటీ సభ్యులు హనుమంత రెడ్డి విమర్శించారు. "వరికపూడిసెల" ప్రాజెక్టు కొరకు పల్నాడు ప్రాంత ప్రజల 70 సంవత్సరాల సుదీర్ఘ పోరాటాల నేపథ్యంలో ముగ్గురు ముఖ్యమంత్రులు శంకుస్థాపనలు చేసిన తర్వాత 2023 నవంబర్ 15న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మరోసారి శంకుస్థాపన చేసినా పనులు ప్రారంభించని నేపధ్యంలో వామ పక్షాలు సీపీఐ, సీపీఎం, వరికపూడిసెల జలసాధన సమితి ప్రజా సంఘాలు, అఖిలపక్ష రాజకీయ పార్టీలు పల్నాడు ప్రాంత ప్రజల ఆకాంక్ష మేరకు ధర్నాలు ప్రాజెక్టు ప్రాంత పర్యవేక్షణలు విజయవాడ కలెక్టరేట్ వద్ద ధర్నా చేశామని , ప్రాజెక్టుకు నిధులు కేటాయించి జిల్లా ఫారెస్ట్ అధికారులకు కట్టవలసిన 15 కోట్ల రూపాయలు చెల్లించి పనులు ప్రారంభించాలని కమ్యూనిస్టు పార్టీలు ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. అటవీ ప్రాంతంలో పనులు ప్రారంభించవలసిన ప్రదేశంలో కాకుండా రైతుల పంట పొలాల్లో ఒక ప్రొక్లైనర్‌ను తీసుకుని వెళ్లి గుంటలు తీయించి మాచర్ల శాసనసభ్యులు రామకృష్ణారెడ్డి వినుకొండ శాసన సభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు నరసరావుపేట పార్లమెంటుకు పోటీ చేయుచున్న అనిల్ కుమార్ యాదవ్ తదితరులను మంగళవారం హడావిడిగా పాపిరెడ్డి కుంట తండా వద్ద పనులు దగ్గరుండి చేయిస్తున్నట్లుగా నటించారని కనీసం అటవీ అధికారులకు చెల్లించవలసిన డబ్బు చెల్లించకుండా క్యాబినెట్ మీటింగ్ లో ప్రాజెక్టుకు నిధులు కేటాయించకుండా పనులు ప్రారంభించినట్లుగా నటించడం పల్నాడు ప్రజలను మరొకసారి మోసగించడానికేనని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం నటించడం మానుకొని పల్నాడు ప్రజల జటిలమైన సమస్యగా ఉన్న నీటి అవసరాలకు తగినట్లుగా ప్రాజెక్టు పనులకు నిధులు కేటాయించి పల్నాడు ప్రజల ఆకాంక్ష మేరకు ప్రాజెక్టును ప్రజలు మెప్పించే విధంగా పనులు ప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి బొంకూరు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సీఏఏ బిల్లు రద్దు చేయాలి

విశాలాంధ్ర - గుంటూరు : ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మత విద్వేషాలు రెచ్చగొట్టేలా నీచ రాజకీయాలకు బీజేపీ ప్రభుత్వం నరేంద్ర మోదీ నీచ రాజకీయాలకు తెరలేపారని పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్‌వలి అన్నారు. బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సీఏఏ బిల్లును వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు షేక్ ఉస్మాన్ ఆధ్వర్యంలో గుంటూరు హిమనీ సెంటర్‌లోని గాంధీ విగ్రహం వద్ద మంగళవారం నిరసన చేపట్టారు. ముస్లిం ప్రజల పట్ల మొసలికన్నీరు కారుస్తున్న రాష్ట్రంలోని జగన్, చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే సీఏఏను రద్దు చేయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొరివి వినయ్ కుమార్, వణుకూరి శ్రీనివాస్ రెడ్డి, చిష్టీ భాషా, అంబటి రత్తయ్య, వెంకటరెడ్డి, షేక్ మౌలాలి, గద్దం పాల్ విజయ్ కుమార్, షేక్ ఆరీఫ్, సందీప్, నూనె పవన్ తేజ, నితిన్ భరద్వాజ్, దేవరపు శ్రీనివాస్, అయూబ్ పాషా, షేక్ గౌస్, ముస్కాన్, గౌసియా, షేక్ కరీం, షేక్ సలీం, రవి, గాలి అశోక్, దేవసాగర్, సయ్యద్ జానీ గోల్డ్, హద్దు, జానీ, మల్లెల మోషే, బోడపాటి శ్రీను, ఉమాదేవి, బాజీ బాబు, కావూరి పరిశుద్ధ రావు, కమాలుద్దీన్, హుస్సేన్, రామకృష్ణ, కృష్ణ, దిలీప్, వసంతరావు పాల్గొన్నారు.

14,15 తేదీల్లో తాగునీటికి అంతరాయం

విశాలాంధ్ర - గుంటూరు కార్పొరేషన్ : మరమత్తు పనుల వలన నగరంలోని పలు ప్రాంతాల్లో గురు, శుక్రవారాల్లో తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని నగర కమిషనర్ కీర్తి చేకూరి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం సాయంత్రం నుండి శుక్రవారం ఉదయం వరకు నగరంలోని నెహ్రూ నగర్, శారదా కాలనీ, వసంతరాయ పురం, హెచ్.ఎల్.ఆర్., ఐపిడి కాలని, స్తంభాల గరువు, గుజ్జనగుండ్ల, విద్యా నగర్, హనుమయ్య నగర్, నల్ల చెరువు, శ్రీనివాసరావు తోట, తారకరామ నగర్, ఏటి అగ్రహారం, బి.ఆర్. స్టేడియం, ఎల్.బి.నగర్, గోరంట్ల, అడవి తక్కెళ్లపాడు, రాజీవ్ గాంధీ నగర్, కోర్ట్ కాంపౌండ్, మిర్చి యార్డ్, హౌసింగ్ బోర్డ్ కాలనీ, కె.వి.పి.కాలని, శ్యామలా నగర్, రెడ్డిపాలెం రిజర్వాయర్ల ప్రాంతాల్లో పూర్తిగా తాగునీటి సరఫరా నిలిపివేయబడుతుందని నగర ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకొని, సహకరించాలని కోరారు.

జనసేనలోకి మాజీ ఎమ్మెల్యే పులపర్తి



విశాలాంధ్ర - మంగళగిరి : ఒక అసాధ్యమైన, అసాధారణమైన రాజకీయ కలయికను రాష్ట్రంలో సాకారం చేయగల శక్తిని మీ అభిమాన బలమే నాకు అందించింది. నాకు ఓటమిలోనూ వెన్నుదన్నుగా నిలిచింది. రెండు చోట్లా ఓడిపోయినా ప్రజల గుండెల్లో నాకు అత్యున్నత స్థానం ఇచ్చారు. ఈ బలంతోనే రాష్ట్ర భవిష్యత్తును కాపాడుకోవాలనే తపనతో కేంద్ర పెద్దలను ఒప్పించి మరీ అసాధ్యంగా కనిపించిన పొత్తును సుసాధ్యం చేశామని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అన్నారు. రాష్ట్రాన్ని వైసీపీ కంబంధహస్తాల నుంచి బయటకు తీసుకొచ్చి నవ శకంలోకి అడుగు పెట్టడానికి ఈ పొత్తు ఎంతో ఉపకరిస్తుందని ఆకాంక్షించారు. భీమవరం మాజీ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు తన అనుచరులతో కలసి మంగళవారం జనసేనలో చేరారు.

అమెరికాలో ఇంటర్న్‌షిప్‌కు విజ్ఞాన్ ఫార్మసీ విద్యార్థులు

విశాలాంధ్ర-గుంటూరు : చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్ ఫార్మసీ కళాశాలకు చెందిన నలుగురు విద్యార్థులు అమెరికాలోని ప్రముఖ అడ్వాన్స్ ఫార్మసీ హాస్పిటల్స్‌లలో ఇంటర్న్‌షిప్‌కు ఎంపిక య్యారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.శ్రీనివాసబాబు మంగళవారం తెలిపారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విజ్ఞాన్ ఫార్మసీ కళాశాలలో ఫార్మా-డికు చెందిన 6వ సంవత్సరం విద్యార్థులు వి.నిస్సీ జోసెఫ్, బి.శ్రీలేఖ, ఎస్‌కే దెహనాజ్, ఎ.వెన్నెల అనే 4 విద్యార్థులు అమెరికాలోని ప్రముఖ హాస్పిటల్స్‌లలో 4వారాల అడ్వాన్స్ ఫార్మసీ ప్రాక్టీస్ ఎక్స్‌పెరిమెంటల్ ట్రైనింగ్ ఇంటర్న్‌షిప్‌కు ఎంపిక య్యారని తెలియజేసారు. ప్రిన్సిపల్ డాక్టర్ పి.శ్రీనివాసబాబు, అధ్యాపకులు, విద్యార్థులను అభినందించారు.

సూపర్ సిక్స్‌పై విస్తృత ప్రచారం

విశాలాంధ్ర - మంగళగిరి : టీడీపీ అధినేత ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలోని సూపర్‌సిక్స్ పథకాలతోనే ప్రజా సంక్షేమం సాధ్యమని ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ తెలిపారు. మంగళవారం సూపర్ సిక్స్ పథ కాలపై టీడీపీ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. వార్డులో ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందజేశారు. టీడీపీ, జనసేన ఉమ్మడి ప్రభు త్వం అధికారంలోకి వస్తే చేపట్టబోయే సూపర్‌సిక్స్ పథకాలపై వార్డు ప్రజలకు అవగాహన కల్పిం చారు. పంచుమర్తి అనూరాధ మాట్లాడుతూ రత్నాలచెరువులో ఎన్నో ఏళ్లుగా ఇళ్ల పట్టాలు లేని పేదలకు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గెలవగానే పట్టాలిస్తారని, దీనివల్ల ప్రజల్లో భరోసా ఏర్పడుతుందన్నారు. కాండ్రు కమల, మురుగుడు హనుమంతురావు నియోజకవర్గ ప్రజలకు ఏం చేశారో ఆలోచించాలన్నారు. కాండ్రు కుటుంబ దోచుకోవడం.. దాచుకో వడం తప్ప నియోజకవర్గ ప్రజలకు చేసిందేమీ లేదని మండిపడ్డారు. ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి మంగళగిరి మొత్తాన్ని అన్ని రకాలుగా దోచుకున్నారని ఆరోపించారు. నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, మంగళగిరి పట్టణ అధ్యక్షులు దామర్ల రాజు, కాండ్రు శ్రీనివాసరావు, గుత్తికొండ ధనుంజయరావు, తదితరులు పాల్గొన్నారు.

సీ-సేఫ్ శిక్షణ

విశాలాంధ్ర - గుంటూరు : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఫెర్నాండెజ్ హాస్పిటల్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్, యూనివర్సిటీ ఆఫ్ బర్మింగ్‌హామ్-యూనిసెఫ్‌తో కలిసి ఆంధ్రప్రదేశ్‌లో సి-సెక్షన్ రేట్లను హేతుబద్ధీకరించడానికి సి-సేఫ్ శిక్షణను ప్రారంభించింది. ఈ శిక్షణ జిల్లా ఆసుపత్రి-తెనాలి (ఆంధ్రప్రదేశ్) లో ఈ నెల 11 నుంచి 15వ తేదీ వరకు నిర్వహించబడుతోంది. ఆంధ్రప్రదేశ్‌లోని ఎంపిక చేసిన ఐదు ప్రభుత్వ ఆసుపత్రులలో(డీహెచ్ తెనాలి, జీజీహెచ్ రాజమహేంద్రవరం, జీజీహెచ్ మచిలీపట్నం, ఏలూరు, డీహెచ్ అనకాపల్లి) విశేషమైన ఈ సి-సేఫ్ ప్రాజెక్ట్ అమలు చేయబడుతోంది. ఈ సౌకర్యాలలో తెనాలి పైలట్ సైట్‌గా గుర్తించబడింది. యోని జననాలను ప్రోత్సహించడమే ప్రాథమిక లక్ష్యంగాను, ముఖ్యంగా సహాయక యోని జననాల(అసిస్టెడ్ వెజీనా బర్త్) కోసం ఈ ప్రాజెక్ట్ ప్రారంభించారు. దీనితో పాటు అనవసరమైన సిజేరియన్లు, వాటి సమస్య లను నివారించడంపైన దృష్టి సారించారు. ఈ శిక్షణ వర్క్‌షాప్‌ను ఫెర్నాండెజ్ ఫౌండేషన్ మిడ్‌వైఫరీ సర్వీసెస్ డైరెక్టర్ ఇందర్‌జీత్ కౌర్, యూనివర్సిటీ ఆఫ్ బర్మింగ్‌హామ్-యూకే డాక్టర్ అమీ విల్సన్, ఎల్లీ ఛారిటీ-యూకే నుంచి మార్తా హారోల్డ్, ది గ్లోబల్ సర్జరీ ఫౌండేషన్-యూఎస్ఏ నుంచి డాక్టర్ జాన్ వరాల్లో, ఆర్‌సీఓజీ-ఇండియా నుంచి డాక్టర్ ఉమా రామ్ ఏర్పాటు చేస్తున్నారు. ఐదు రోజుల పాటు కొనసాగే ఈ వర్క్‌షాప్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బొమ్మలతో సిమ్యూలేషన్స్‌పై శిక్షణతో పాటు సురక్షిత పద్ధతులు, సహకార సంరక్షణను ప్రోత్సహిస్తుంది.

వైసీసీ కౌన్సిలర్ల రాజీనామా

విశాలాంధ్ర - చిలకలూరిపేట : అధికార వైసీపీలో రాజకీయాలు సెగలు రేపుతున్నాయి. ఇప్పటివరకు పార్టీ నియోజకవర్గ సమన్వయ కర్తగా వ్యవహిరిస్తున్న మల్లెల రాజేష్ నాయుడును మారుస్తున్నారన్న సమాచారంతో వైసీసీలో గందర గోళం నెలకొంది. సోమ వారం తెల్లవారుజాము రెండు గంటల నుంచి మంగళవారం రోజంతా హైడ్రామా కొనసా గింది. నరసరావుపేట రోడ్డులోని ఎన్నికల పార్టీ కార్యాలయంలో మల్లెల రాజేష్‌నాయుడు, ముఖ్యనేతలు, ప్రజాప్రతినిధుల సమావేశాలు కొనసాగాయి.మరోవైపు వైసీపీ కౌన్సిలర్లు మల్లెల రాజేష్‌నాయుడుకు టికెట్ ఇవ్వకపోతే తాము పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. కౌన్సిలర్ పదవులకు రాజీనామాలు చేస్తామని హెచ్చరిం చారు. మూడు గ్రూపులుగా ఉన్న పార్టీ ఒక్కతాటిపైకి తెచ్చారని మల్లెల రాజేష్ నాయుడుకు కాకుండా మరేవరికి సీటు కేటాయించినా పార్టీ మనుగడ కష్టమన్నారు. రాజేష్‌నాయుడు విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. నేరుగా మంత్రి విడదల రజినిపై విమర్శలు ఎక్కు పెట్టారు. ఐదు సంవత్సరాల కాలంలో సొంత పార్టీ నాయకులు అరెస్టులు చేయించి, కేసులు పెట్టారని ఆరోపించారు.

మంత్రి విడదలపై మల్లెల ఆరోపణలు

విశాలాంధ్ర - చిలకలూరిపేట : ఎన్నికలకు సమయం ముంచుకొస్తుంది. ఇంకా రెండు రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ కూడా విడుదల కానుంది. ఈ క్రమంలో ప్రతి పార్టీ ఉన్న సమయంలో ఎక్కువ మంది ప్రజల్ని కలిసి వారిని ప్రభావితం చేసే అంశంపై దృష్టి సారిస్తారు. అసంతృప్తి ఉన్న వారిని కలిసి బుజ్జగించుకుంటారు. గెలుపే లక్ష్యంగా పనిచేస్తారు. అయితే చిలకలూరిపేట నియోజకవర్గంలోని వైసీపీలో పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉంది. పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు, మంత్రి విడదల రజిని మధ్య విభేదాలు తారా స్థాయికి చేరాయి. మంగళవారం ఏకంగా మల్లెల రాజేష్‌నాయుడు విడదల రజినిపై విమర్శలు ఎక్కుపెట్టారు. రజినికి తాను ఆరున్నర కోట్లు ఇచ్చానని ఆరోపణలు గుప్పించటంతో ఈ విభేదాలు తారా స్థాయికి చేరాయి. మరోవైపు మల్లెల రాజేష్‌నాయుడు సీటును మార్చటానికి విడదల రజిని ప్రయత్నిస్తున్నారని మల్లెల ఆరోపించారు.

అసలేం జరిగింది...? కాపు సామాజిక వర్గానికి చెందిన మల్లెల రాజేష్‌నాయుడును వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్తగా నియమించారు. గత ఎన్నికల్లో బీసీ సామాజిక వర్గానికి చెందిన మహిళ విడదల రజినికి టికెట్ కేటాయించి వినూత్న ప్రయోగానికి తెరతీసిన పార్టీ అధిష్టానం మరోసారి మల్లెల రాజేష్ నాయుడు రూపంలో సరికొత్త ప్రయోగం చేసింది. మంత్రి రజిని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్తగా నియమించటంతో చిలకలూరిపేటలో మల్లెల రాజేష్‌నాయుడును సీఎం జగన్‌కు పరిచయం చేసి సమన్వయకర్తగా నియమించటంలో మంత్రి పాత్ర కూడా కీలకం అనడంతో సందేహం లేదు. సమన్వయకర్తగా బాధ్యతలు స్వీకరించిన కొన్ని రోజుల్లోనే మంత్రి విడదల రజిని, మల్లెల రాజేష్ నాయుడు మధ్య విభేదాలు మొదలయ్యాయి.

ఎవరి పంతం వారిదే..

రాష్ట్రంలో కీలక పదవిలో ఉన్న మంత్రి విడదల రజిని ఇప్పుడు చక్రం తిప్పుతున్నారు. మల్లెల రాజేష్ నాయుడును మార్చాలని, మరో వ్యక్తికి పదవి కేటాయించాలని మంత్రి సిఫార్సు చేస్తున్నట్లు మల్లెల వర్గం ఆరోపిస్తున్నారు. ఇందులో భాగంగా ఇటీవల కొంత మంది పేర్లు బయటకు వచ్చాయి. ఇదే అంశంపైనే మల్లెల రాజేష్‌నాయుడు మండిపడుతున్నారు.

దేవాంగ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర - మంగళగిరి : మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని లక్ష్మీ నరసింహస్వామి కాలనీ డాక్టర్ వైఎస్సార్ అర్బన్ హెల్త్ కేర్ సెంటర్ ప్రక్కన 9 సెంట్ల స్థలంలో మంగళవారం ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఎమ్మెల్యే ఆర్కే దేవాంగ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగింది. ఎమ్మెల్యే ఆర్కే మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అభివృద్ధి కోసం ఎంతో పాటుపడుతున్నారని, అదే బాటలో మంగ ళగిరి నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు కమ్యూనిటీ హాల్స్ నిర్మించడం జరిగిందన్నారు. మంగళగిరి అమరా వతి దేవాంగ సంక్షేమ సంఘం వారు తమకు ఒక కమ్యూనిటీ హాల్ నిర్మించవలసినదిగా ఎమ్మెల్సీ మురుగుడు హను మంతరావు, ఎమ్మెల్యే ఆర్కేని కోరడం జరిగిందని, దేవాంగ్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 9 సెంట్లు స్థలాన్ని మంగళగిరి బైపాస్ వద్ద గల కార్పొరేషన్ స్థలాన్ని కేటాయించి శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని అన్నారు. కార్యక్ర మంలో దేవాంగ కార్పొరేషన్ చైర్మన్ బీరక సురేంద్రబాబు, ఆంధ్రప్రదేశ్ దేవాంగ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు నక్కిన చిన్న వెంకట రాయుడు, వేమన దుర్గారావు, కాలేపు సత్యనారాయణ, బల్ల వెంకటరమణ, అల్లక తాతారావు, ముతిక వీరవెంకట సత్యనారాయణ, కొసనం కోటనాగ శ్యామలరావు మాస్టారు, బీరక నాగమల్లేశ్వరరావు, బొమ్మన శ్యాం కుమార్, కనకం రాజారావు పాల్గొన్నారు.

మహారాజశ్రీ గురజాల సివిల్ జడ్జి (సీనియర్‌డివిజన్) కోర్టులో
E.P. No. 34 / 2015 in O.S. No.155 / 2010
బిట్వీన్ :
యేచూరి సుబ్బారావు ...డి.హెచ్.ఆర్
మరియు
అలేటి ఆంజనేయులు (డైడ్) మరియు వగైరాలు ...జె.డిఆర్స్
ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తి పై కోర్టువారు ది.27-03-2024వ తేది ఉ॥గం॥10-30ని॥ల లగాయతు బహిరంగ వేలము వేయుదురు.కావున పాటదారులు వేలము షరతులు కోర్టులో తెలుసు కొని పాటలో పాల్గొనవచ్చును.
షెడ్యూలు:గుంటూరు డి॥, నరసరావుపేట రి.డి॥, దాచేపల్లి(మం), తంగెడ రెవిన్యూ గ్రామంలోని పిడుగురాళ్ళ సబ్.రిజిష్టర్ యిలాకాలోని సర్వే నెం.568/2లోని య.2-29సెంట్లుకు హద్దులు: తూర్పు: దారిబత్తుల దానయ్య పొలము మరియు పోతుల పుల్లయ్య మరియు వగైరాల భూమి, దక్షిణం: N.S.P. కాలువ మరియు వట్టి చంద్రరెడ్డి మరియు వగైరాల పొలము, పడమర: గుండెబోయిన హుస్సేనమ్మ మరియు వగైరాల భూమి, ఉత్తరం: పప్పుల పెద సాంబులు పొలము.
(ఇ.సి. దాఖలా అన్యాక్రాంతములు లేవు)
డి.హెచ్.ఆర్ విలువ :2,00,000/-
అమీనా విలువ : 20,00,000/-
వేలం తేదీ. 27-03-2024.
ఫర్దర్ హియరింగ్ తేదీ. 03-04-2024.
కందిమళ్ళ సూర్యరాజు, B.L
డిహెచ్ఆర్ తరపు న్యాయవాది, గురజాల. సెల్: 9849738323

టీడీపీ, జనసేన, బీజేపీ కూటమితో యుద్ధానికి సిద్ధం

విశాలాంధ్ర - వినుకొండ : టీడీపీ, జనసేన, బీజేపీ కూటమితో త్వరలో జరగనున్న ఎన్నికలలో యుద్ధానికి తాము సిద్ధంగా ఉన్నామని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మ నాయుడు సవాల్ విసిరారు. వైసీపీ 14వ ఆవిర్భావ దినో త్సవం సందర్భంగా పార్టీ కార్యాలయం ఎదుట మంగళవారం పార్టీ జెండాని ఎగురవేసి, వైయస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఎంత మంది వచ్చి నా, ఎన్ని పార్టీలు కలిసి వచ్చిన సరే ఎదుర్కొడానికి తాను, తమ నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు వ్యక్తిగత దూషణలు మానుకోవాలని, జీవి పదేళ్ల పాలన అసమర్థ పాలన జరిగిందని ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు అన్నారు. ఈ కార్యక్ర మంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయ వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - రొంపిచర్ల : స్థానిక హైవే రోడ్డు ప్రక్కన గల శ్రీ షిర్డీ సాయి బాబా ఆలయ 24వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సాయిబాబా వారిని ప్రత్యేకంగా, అందంగా అలంకరించి పూజలు, అభిషేకములు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

డాక్టర్ షమ సుల్తానకు 'సిగ్నోరైజ్ అవార్డు'

విశాలాంధ్ర - గుంటూరు : ప్రముఖ గైనకాలజిస్ట్, యువ నారిస్ హెల్త్ కేర్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు, హోప్ విన్ హాస్పిటల్స్ డైరెక్టర్ డాక్టర్ షమ సుల్తాన వైద్య రంగంలో కడు బీద వారికి చేస్తున్న సేవలను పురస్కా రించుకుని బిజినెస్ నెట్‌వర్క్ ఇంటర్నేషనల్ వారు 'సిగ్నోరైజ్' అవార్డు ను ప్రదానం చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరిం చుకొని గుంటూరు నగరంలోని ఎల్‌కం హోటల్ నందు బిజినెస్ నెట్వర్క్ ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో 'సిగ్నోరైజ్' అవార్డుల ప్రదానో త్సవ కార్యక్రమం సోమవారం వైభవోపేతం జరిగింది. గుంటూరు పట్టణంలోనే ప్రముఖ వైద్యులందరూ డాక్టర్ షమ సుల్తానకు అభినం దనలు తెలియజేశారు. అనంతరం డాక్టర్ షమ సుల్తాన మాట్లాడుతూ నాకు వచ్చిన అవార్డుల ప్రేరణతో భవిష్యత్తులో పేదవారికి అతి తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్య సేవలు అందిస్తానన్నారు. పేదలకు ఆరోగ్య భరోసా కల్పించడమే తమ కర్తవ్యమని ఆమె పేర్కొన్నారు.

లాంలో ఆగని అక్రమ నిర్మాణాలు

విశాలాంధ్ర-తాడికొండ : మండల పరిధిలోని లాం గ్రామ కొండ, పోరంబోకు భూములలో అక్రమ నిర్మాణాలు ఆగటం లేదు. గ్రామంలో 30 మంది వరకు అక్రమ నిర్మాణాలు చేపట్టినట్లు పంచాయతీ, రెవెన్యూ అధికారులు ఇటీవల గుర్తించారు. నిర్మాణాలు తొలగించేందుకు కొందరికి నోటీసులు అందజేశారు. మరికొందరికి నోటీసులు ఇవ్వవలసి ఉంది. పక్క మండలాలకు చెందిన కొందరు వ్యక్తులు సైతం ఇక్కడ ఎలాంటి అనుమతులు లేకుండా ఇళ్ల నిర్మాణాలు చేపట్టినట్లు అధికారులు గుర్తించారు. అందరికీ నోటీసులు ఇచ్చి ఇళ్ల నిర్మాణాలను తొలగిస్తామని అధికారులు తెలియజేస్తు న్నారు. ప్రధానంగా వైసీపీకి చెందిన నాయకులు ఇందులో ఉన్నట్లు సమాచారం. అధికారులు కూడా ఏమీ చేయలేక చేతులెత్తేస్తున్నారు. అదేమంటే తమకు రెవెన్యూ, పోలీసుల సహకారం ఉంటేనే నిర్మాణాలను తొలగిస్తామని లేకుంటే తమ వల్ల కాదు అంటూ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరెడ్డి తెలియజేస్తున్నారు. ఇంత జరుగుతున్న రెవెన్యూ అధికారులు స్పందించడం లేదని గ్రామస్తులు బాహాటంగానే విమర్శలు చేస్తున్నారు

రెండోరోజు స్వర్ణకారుల నిరాహార దీక్ష

విశాలాంధ్ర-మంగళగిరి : స్వర్ణకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని మంగళగిరి చేనేత భవన్ ప్రారంభోత్సవ సభలో రాజ్యసభ సభ్యులు విజయ్ సాయి రెడ్డి స్వర్ణకారుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని చెప్పి మోసం చేశారని గుంటూరు జిల్లా స్వర్ణకార సంక్షేమ సంఘం అధ్యక్షులు పారేపల్లి మహేష్ విమర్శించారు. గుంటూరు జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షులు పారేపల్లి మహేష్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష రెండో రోజు మంగళవారం పట్టణం లోని షరాఫ్ బజారులో కొనసాగాయి. స్వర్ణకారుల సమస్యల సాధనకై అందరూ కలిసికట్టుగా పోరాడాలని స్వర్ణకార కార్పొరేషన్‌ని సాధించుకునే వరకు ఈ ఉద్యమం ఇలాగే కొనసాగుతుందని పారేపల్లి మహేష్ తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం యువజన అధ్యక్షులు కుమ్మర క్రాంతి కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వర రావు, యువజన కార్యదర్శి కొల్లూరు హనుమంతరావు, గుంటూరు జిల్లా కోఆర్డినేటర్ కాగితాల స్వాతి గౌడ్, మంగళగిరి నియోజకవర్గ అధ్యక్షులు ఉడత శ్రీనివాస్‌రావు, జాయింట్ సెక్రటరీ తిరు వీధుల కిరణ్, యువజన అధ్యక్షులు అలా శివాజీ యాదవ్, మంగళగిరి పట్టణ స్వర్ణకార సోదరులు పాల్గొని తమ మద్దతు తెలియజేశారు.